PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 149 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 27 మే 2025

## అందాల పోటీలకు 200 కోట్లు




## ఫార్ములా కేసులో 28న విచారణకు రండి




# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని



- మనకు హాని కలిగించే చర్యలతోనే సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

**గాంధీనగర్,26(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు-రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు వివరాలు 2లో

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

- 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క




**హైదరాబాద్, 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి వివరాలు 2లో

# కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి

- అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన



**న్యూఢిల్లీ,26(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచదేశాలను గడగడలాడించిన కోవిడ్మళ్లీ భారత్‌లో వ్యాపిస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 1009 క్రియాశీల కేసులు నమోదు అయ్యాయి. వారం వ్యవధిలో 750 మంది కొత్తగా కరోనా సోకిందని సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే ఈ నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ వివరాలు 2లో

# రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

- ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు



**హైదరాబాద్, 26(పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంవత్సరం ముందుగానే వర్షాకాలం వచ్చింది. గత కొద్ది రోజుల నుంచి దేశ వ్యా ప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజల కు చుక్కలు చూపి స్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్ర ల్లో నూ మోస్త రు నుంచి భారీ వర్షాలు కురు స్తున్నాయి. 27, 28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో వివరాలు 2లో

# ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

- ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం
- గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్



**హైదరాబాద్, 26(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం వివరాలు 2లో

# త్వరలోనే పిసిసి కార్యవర్గ మార్పు

- మంత్రివర్గ విస్తరణకు కూడా రాహుల్ ఓకే
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



**న్యూఢిల్లీ,26(పిసిడబ్ల్యూ న్యూస్):** ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ-అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి వివరాలు 2లో



# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

- ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**న్యూఢిల్లీ,26(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని వివరాలు 2లో

# 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

- వీలైనంత త్వరగా ఆధార్ -ఈ సంతకం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**హైదరాబాద్, 26(పిసిడబ్ల్యూ న్యూస్):** అవినీతి రహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాల యంలోని తన కార్యాల యంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధ ప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ వివరాలు 2లో

# కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బాహల్ కీలక సూచనలు చేశారు.కరోనా కొత్త వేరియంట్ల పట్ల ప్రజలు భయాందోళన పడాల్సిన అవసరం లేదని చెప్పిన ఆయన.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాయని తెలిపారు. తన అభిప్రాయం ప్రకారం ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. ఎవరైనా క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి సంబంధిత సమస్యలు ఉన్నవారైతే.. ఎలాంటి ఇన్‌ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిఎంఆర్ చీఫ్ సూచించారు.

# గిఫ్ట్ డీడ్ కోసం లక్ష లంచం డిమాండ్

## - ఎసిబికిచిక్కిన ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్

**ఖమ్మం,మే 26(పిసిడబ్ల్యు న్యూస్):** ఓ రైతు నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ అరుణ సోమవారం ఎసిబి వలలో చిక్కుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం నగరానికి చెందిన ఓ వ్యక్తికి ఖమ్మం రూరల్ మండలం, తల్లంపాడులో రెండువేల గజాల స్థలం ఉంది. దీనిని తన కుమారుడి పేరుపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్‌రిజిస్ట్రార్‌ను అడగగా రూ.లక్ష వరకు డిమాండ్ చేశారు ఆ డబ్బులను ఇచ్చేందుకు నిరాకరించిన బాధితుడు ఎసిబికి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు ట్రాప్ చేసి సబ్‌రిజిస్ట్రార్‌కు సంబంధించిన డాక్యుమెంట్ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరరావుకు ముందుగా రూ.30 వేలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం తీసుకున్న డబ్బులను సబ్‌రిజిస్ట్రార్‌కు కార్యాలయంలో అందిస్తుండగా వారిద్దర్నీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

# 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

(మొదటి పేజీ తరువాయి)

విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదో న్నతి పొందిన ఉద్యో గులకు పోస్టింగ్‌లపై మంత్రి గారు సమీక్షించారు. మంత్రి గారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు- రిజిస్ట్రేషన్ పక్రి యను మరింత వేగవంతం చేయడంలో భాగం గా ఆధార్- ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అద నంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

# ఫార్ములా కేసులో 28న విచారణకు రండి

## - కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు



**హైదరాబాద్, 26(పిసిడబ్ల్యు న్యూస్):** భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావుకు ఏసీబీ నోటీసులు పంపింది. ఫార్ములా ఈ కేసుకు సం బంధించి 28న విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొం ది. ఈ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. యూకే, అమెరికా పర్యటన తర్వాత విచారణకు హాజరవుతానని ఆయన సమా ధానం ఇచ్చారు. అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వా త హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు. సీఎం రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. అందుకే ఆయ న కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు- ఆయన తెలిపారు.

# అమెరికాలో ప్రభాకర్ రావుకు చుక్కెదురు

**హైదరాబాద్, 26(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు అమెరికా కోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కక్షలో భాగంగా తనపై కేసులు పెట్టారని.. కాబట్టి, తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే జూన్ 20లోగా కోర్టులో హాజరు కావాలంటూ ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేసింది.

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

(మొదటి పేజీ తరువాయి)

బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

# రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమా బాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్‌ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది.వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక, ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# త్వరలోనే పిసిసి కార్యవర్గ మార్పు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు- తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటు-ంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించా డు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.

# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయింపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు- పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాం గ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రా న్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియా మకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట, 26(పిసిడబ్ల్యు న్యూస్):** అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.



# ఘనంగా కోటి బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమం..

**• బీసీలు సంఘటితమైతే సాధించలేనిది ఏమీ లేదు • బీసీల హక్కులు , అవకాశాలు హరిస్తే సహించేది లేదు • పార్టీలు, సంఘాలు వేరైనా రాజ్యాధికారం కోసం బీసీలంతా ఒక్కతాటిపైనే.. • బీసీల సంఘటిత శక్తితో రాష్ట్రంలో సమానత్వాన్ని సాధిస్తాం.. • బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్**





**హనుమకొండ, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణాలో బీసీల సమైక్యతను, సంఘటిత శక్తిని పెంపొందించే దిశగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రతిష్టాత్మకంగా బీసీల కోటి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి, విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, మాజీ బీసీ కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ ల చేతుల మీదుగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమ ప్రాధాన్యతను వివరిస్తూ దాసు సురేశ్ ప్రారంభోపన్యాసం గావించారు.. తెలంగాణాలో బీసీల సమైక్యతను, సంఘటిత శక్తిని పెంపొందించే దిశగా ప్రతిష్టాత్మకంగా "బీసీల కోటి సభ్యత్వ నమోదు" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామన్నారు. బీసీ రాజ్యాధికార సాధన కోసం మొదటి విడతగా పది లక్షల మంది కార్యకర్తల సభ్యత్వ నమోదును జూన్ నెల చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. గ్రామ,వార్డు,మండల,బస్తీ పట్టణ ,నియోజకవర్గ, జిల్లాలా వారీగా సభ్యత్వాల నమోదు కొనసాగుతున్నదనీ తదనంతరం ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీలు , మండేలాలు , నియోజకవర్గాల వారీగా పటిష్ట కమిటీల నిర్మాణం చేపట్టనున్నామని తెలియాచేసారు.15 సంవత్సరాలు పైబడిన ప్రతీ బీసీ బిడ్డకు సభ్యత్వ నమోదు అందుబాటులో ఉండనున్నదనీ, ఆన్లైన్లో కూడా సభ్యత్వ నమోదు ఫ్రీ గా చేసుకునే వెసులుబాటు కల్పించామని దాసు సురేశ్ పేర్కొన్నారు..క్రియాశీలక నాయకులకు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించనున్నామనీ.. బీసీలకు నాయకత్వం చేపట్టాలనే ఆసక్తి కలిగిన యువ నాయకులకు, మహిళలకు అన్ని కమిటీలలో అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు. కోటి సభ్యత్వాల నమోదు కార్యక్రమానికి బీసీ నాయకులు , ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బీసీలు ఎక్కువ మొత్తంలో ప్రజాప్రతినిధులు కావడానికి ఈ సభ్యత్వ కార్యక్రమము చాలా ఉపయోగపడుతుందని అన్నారు. బీసీ ఇంటెలెక్టువల్ ఫోరమ్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ ఒకప్పటిలా కాకుండా నేడు బీసీలు చాలా చైతన్యవంతంగా ముందుకు వెళు _న్నారని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో బీసీ నాయకులు కోటి బీసీ నాయకుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన విజయవంతం చేయడానికి ప్రతి బీసీ బిడ్డ కార్యోన్ముఖులుగా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాజీ బీసీ కమీషన్ చైర్మన్ వకుళభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ.. ప్రతి బీసీ బిడ్డ నేను బీసీ రాజ్యాధికార సమితిలో ఒక సభ్యత్వం పొందిన వ్యక్తినని సగర్వంగా చెప్పుకునే విధంగా కోటి బీసీల సభ్యత్వాలను నిర్ణీత కాలంలో పూర్తిచేసి బీసీ నాయకులకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలన్నారు.బీజేపీ బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ రాజ్యాధికారం లో భాగంగా కోటి బీసీ సభ్యత్వ కార్యక్రమాలను ప్రారంభించడం నూతన అధ్యాయానికి నాంది అని తెలిపారు..దాసు సురేశ్ బృందం చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.మాజీ ఎం బి సీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జాతీయ బీసీ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, నందగోపాల్, అడ్వకేట్లు శ్రీనివాస్ యాదవ్, వంశీ కృష్ణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయ కురాలు అరుణశ్రీ, ప్రోగ్రామ్ కన్వీనర్ వైద్య రాజగోపాల్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్, వంగ రవి, చిలువేరు రవీందర్, జిహెచ్ఎంసి మహిళా నాయకురాలు బండారు పద్మా వతి, బొమ్మ నరేందర్,మందవెంకటస్వామి, భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి డివిజన్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తా...

**• వర్షాకాలం నాటికి డ్రైనేజీలు రోడ్ల నిర్మాణం చేపడతానన్న ఎమ్మెల్యే నాగరాజు**





**హనుమకొండ, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ కడిపికొండ గ్రామ మసీద్ నందు రూ. 20 లక్షల రూపాయల జి డబ్ల్యు ఎం సి సాధారణ నిధులతో అంతర్గత రోడ్లు , సైడ్ డ్రైన్ ల నిర్మాణాలకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభం దృష్ట్యా నగరంలో ఏ బి సి కేటగిరీలుగా ప్రాంతాలను ఎంపిక చేసిన అత్యవసర కాలనీలకు త్వరగతిన పనులను పూర్తే చేసే పనిలో భాగంగానే శంకుస్థాపనలు చేపడుతున్నామని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.కొబ్బరికాయ కొట్టిన అనతికాలంలోనే పనులను పూర్తి చేస్తున్నామని,వర్షపు నీరు ఆగకుండా చూడాలనేది మా బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనే అధిక నిధులను మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలలో అండగా నిలిచిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగస్వామ్యం అవుతున్న ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ప్రజల సహకారం ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు సట్ల సదానందం, మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస రెడ్డి, మెట్టుకు ద చైర్మన్ పైడిపాల రఘు చందర్, కాంగ్రెస్ నాయకులు వెంకటరమణ, కర్ర హరీష్ రెడ్డి, యూత్ నాయకులు కట్కూరి రేవంత్, బస్కే ప్రణయ్ తో ప్రజా ప్రతినిధులు డివిజన్ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**• రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు**

**• ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష**

**• ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సీఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సి ఎస్**



**హనుమకొండ, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు,ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ కలెక్టర్లు, ఉన్నతాధికారులతోఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా... జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. అంతకు ముందుహైదరాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ,జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.ఈ సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడిక ల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర, ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కె ఎం సి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎం జి ఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 4ß డివిజన్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**హనుమకొండ, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** 49వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఎంపీ లాడ్స్ నిధుల నుండి 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి సోమవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఊరికి రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సబ్ రిజిస్టర్?



**ఖమ్మం,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** లంచం తీసుకుంటూ ఏసీపీ కి పట్టుబడింది, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ, ఆమెను ఏసీబీ అధికారులు ఈరోజు వలవేసి నేరుగా పట్టుకున్నారు. వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లా.రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2వేల గజాలు తన కొడుకు పేరు మీద గిఫ్ట్ డీడ్ కోసం సబ్ రిజిస్టర్ అరుణ ను ఆశ్రయించగా రూ.యాభై వేలు డిమాండ్ చేసింది. దీంతో గత్యంతరం లేక బాధితులు ఏసీబీ ని ఆశ్రయించారు. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ. 30 వేలు లంచం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది.ఈ మేరకు సోమవారం రిజిస్ట్రేషన్ చేసేందుకు డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా రూ.30 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యం లో ఏసీబీ దాడి చేసి పట్టుకున్నారు. గత 9 నెలల క్రితమే సబ్ రిజిస్టర్ అరుణ వరంగల్ జిల్లా నుంచి బదిలీ పై రూరల్ కు వచ్చింది. ఈ దాడుల్లో ఏసీబీ అధికారు లు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో విద్యుదాఘాతంతో గేదె మృతి

**- లక్ష నష్టం, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి విజ్ఞప్తి**

**హుజురాబాద్, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణంలోని పోచమ్మ దేవాలయం సమీపంలో సోమవారం జరిగిన ఓ విషాద ఘటనలో విద్యుత్ షాక్‌కు గురై ఓ గేదె మృతి చెందింది. ఈ ఘటనతో గేదె యజమాని సింగరవేణి శ్రీనివాస్ (గొల్లవాడ) తీవ్ర నష్టాన్ని చవిచూశారు.వివరాల్లోకి వెళితే, శ్రీనివాస్‌కు చెందిన గేదె మేత కోసం వదిలివేయగా, మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు చేరుకుంది. ఈ క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు.పాడి పశువు మృతి చెందడంతో తమ జీవనోపాధి కోల్పోయామని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. పాలు ఇచ్చే గేదె మృతి చెందడం వల్ల కుటుంబ పోషణ కష్టమవుతుందని, ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.



## జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా బొడ్డు రాజు నియామకం...

**- నియామక ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్**



**కరీంనగర్ టౌన్,మే26(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా వైస్ చైర్మన్ గా బొడ్డు రాజును నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు లీగల్ సెల్ జిల్లా చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా బొడ్డు రాజు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనను వైస్ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి మరియు లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పఠాన్ చెరువుకు కొత్త డిఎస్‌పి

**- సాదర స్వాగతం పలికిన టెలికం బోర్డ్ మెంబర్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు డివిజన్ కు బదిలీపై కొత్తగా వచ్చిన డి ఎస్ పి ప్రభాకర్ కు స్థానిక నాయకులు, ప్రజలు సాదర స్వాగతం పలికారు.ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర టెలికం బోర్డ్ మెంబర్,సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి బైండ్ల కుమార్ నూతన డి ఎస్ పి ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ పఠాన్ చెరువు పరిధిలోని లా అండ్ ఆర్డర్ ను గాడిలో పెట్టి, పేద ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాత సంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్, అంగడి బాల రాజ్ అడ్వకేట్, బిజెపి రాష్ట్ర ఎస్ టి మోర్చా కార్యవర్గ సభ్యులు, స్థానిక జర్నలిస్ట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీల జేఏసీ ఎన్నిక

**- అధ్యక్షులుగా గుగులోతు రాము**

**- గౌరవ అధ్యక్షులుగా కుచన సతీష్**

**- జనరల్ సెక్రెటరీ జటంగి రమేష్**



**కురవి, మే 26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీల మూడు సంఘాలు కలిసి తెలంగాణ పంచాయతీ సెక్రటరీ- జేఏసీ గా కురవి, సిరోల్ మండల కార్యదర్శులు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. జేఏసీ అధ్యక్షులుగా గుగులోతు రాము, గౌరవ అధ్యక్షులుగా కుచన సతీష్, జెనరల్ సెక్రటరీ జటంగి రమేష్, కన్వీనర్ లు గా వంకుడోతూ శ్రీహరి, డి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఊరుకొండ రాజు ఏండి కరిష్మా, రజిత, వెంకటేష్, తుపాకుల అశోక్ లను ఎన్నుకోవడం జరిగింది.వారు మాట్లాడుతూ కురవి, సీరోల్ జేఏసీ అధ్యక్షులుగా జి రాము తనను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అన్ని సంఘాలు కలిసి ఒక జేఏసీ గా ఏర్పాటు చేసుకోవడం చాలా శుభపరిణామం అని తెలిపారు. కార్యదర్శులు గ్రామలలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా జేఏసీ అన్ని విధాలుగా పనిచేస్తుంది అని తెలిపారు.

## పాలీసెట్‌లో స్టేట్ ర్యాంక్ సాధించిన వివేకానంద స్కూల్ విద్యార్థి



**కోరుట్ల మే 26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** వివేకానంద విద్యనికేతన్ స్కూల్ 10వ తరగతి చదివిన విద్యార్థి వాసాల శ్రీవత్సవ S/O శేషాషయన 10 వతరగతిలో 574 సాధించి మరియూ పాలిసెట్ లో 114 మార్కులు సాధించి స్టేట్ 78 వ ర్యాంక్ సాధించినందున వాసాల శ్రీ వాస్తవ ను పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు అభినందించారు

## దయర్ గూడా అంబేద్కర్ పార్క్ ప్రాంగణంలో బెల్లి లలితక్క వర్ధంతి

**● ఘన నివాళులు అర్పించిన DR. BR.అంబేద్కర్ సంఘం**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మే 26,(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ గణ కోకిల బెల్లి లలితక్క వర్ధంతినీ పురస్కరించుకొని దయర్ గూడా అంబేద్కర్ పార్క్ లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఘన నివాళులు అర్పించరు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిధిలు మాట్లాడుతూ నీ పాట ఒక విప్లవం! నీ పాట ఒక తూటా!! నీ పాట ఒక చైతన్యం!!! ని పాటల తో పాలకవర్గానికి చెమటలు పట్టించిన ఒక ధీర వనితవు నీ శరీరాన్ని 17 ముక్కలు చేయగలిగారు కానీ నీ ఆశయాన్ని మాత్రం ముట్టుకోలేకపోయారు నువ్వు లేకున్నా మీ పాట మమ్మల్ని పోరాడేలా స్ఫూర్తినిస్తుంది అక్క అన్ని అన్నారు. ముందుగా ఈ నాటి ముఖ్య అతిధి బాయిర్ హరిబాబు అంబేద్కర్ మహనీయునీకి అలాగే బెల్లి లలితక్క చిత్ర పాఠానికి జ్ఞాన మాలలు వేసి జ్ఞాన జ్యోతిని వెలిగించి బుద్ధ వందనం చేశారు కార్యక్రమంలో నిత్యామల కన్వినర్ సింగూరు పాండు సభ్యులు బేగారి నర్సింహా, పోతురాజు రమేష్, రాజేష్ పాశ్వాన్ మరియు పసులది రాములు తదితరులు పాల్గొని విప్లవ వీర వనిత బెల్లి లలితక్క కు జోహార్లు అర్పించ్చి వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## "తొందరపడి ఒక కోయిల ముందే కూసినట్టు"...

**● వాతావరణం చల్లబడక ముందే కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చిన అధికారులు... ● ఇదే చిత్తశుద్ధి వేతనాలు సకాలంలో ఇవ్వడంలో, వేతనాలు పెంచడంలో, వైద్యం అందించడంలో అధికారులు చూయించాలి**



**రామగుండం,మే26(పీసీడబ్ల్యూ న్యూస్):** తొందరపడి ఒక కోయిల ముందే కూసిన చందంగా తుఫాను కారణంగా వచ్చిన వర్షాలను ఆసరాగా చేసుకుని వాతావరణం చల్లబడక ముందే సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పని వేళలను మార్చి కార్మికులను ఇబ్బందులకు గురిచేసి కొంతమంది అధికారులు సంభన పడుతున్నారు. కనీసం నెలరోజులు కూడా వేసవికాలంలో పని వేళలు మార్చకుండా పూర్తిస్థాయిలో వాతావరణం చల్లబడక ముందే వేసవికాలం పూర్తి కాకముందే కాంట్రాక్టు కార్మికుల పనివేళలో మార్చడం అధికారులకు కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ఉన్న ద్వేషపూరిత వైఖరికి నిదర్శనం. అయినప్పటికీ నీ కాంట్రాక్ట్ కార్మికులు పనిలో వెనక్కి తగ్గకుండా డ్యూటీలు నిర్వహిస్తున్నారు. అధికారులు కూడా ఇదే చిత్తశుద్ధి వేతనాలను సకాలంలో ఇప్పించడంలో, కాంట్రాక్ట్ కార్మికులకు వైద్యం అందించడంలో, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో చూయించాలి. రామగుండం 1 డివిజన్లో సకాలంలో వేతనాలు ఇవ్వక కార్మికులు ఇబ్బందులు పడుతుంటే కొంతమంది అధికారులు మాత్రం వేతనాలు ఇప్పించే చిత్తశుద్ధి లేక సంబరపడుతున్నారు. కార్మికులపై ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కార్మికుల నువ్వు కట్టు బానిసలుగా చూస్తున్నారు. అధికారులు తమ అంత పనులకు సైతం కార్మికులను వాడుకుంటూ రాచరిక విధానాలను అనుసరిస్తున్నారు. ఇదే వైఖరి కొనసాగితే భవిష్యత్తులో కార్మికులంతా ఐక్యమై పోరాటపాట పట్టవలసి వస్తుందని సింగరేణి యాజమాన్యానికి కార్మికులకు వేధిస్తున్న అధికారులకు స్పష్టం చేస్తున్నాం.

## డీఎస్పీ రవీందర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఘన సన్మాన సభ

**● పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు డీఎస్పీగా తన పదవీకాలాన్ని పూర్తి చేసి బదిలీ అయిన రవీందర్ రెడ్డి ప్రజాసేవా కృషికి గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమం రామచంద్రాపురం శ్రీ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఆయనను కాట దంపతులు కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ,రవీందర్ రెడ్డి విధినిష్ఠతో, ప్రజలతో సమన్వయంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు అని ప్రశంసించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు హాజరై, రవీందర్ రెడ్డి సేవలను ప్రశంసించారు. ఆయన ప్రజలతో పాటు పోలీసు వ్యవస్థకు చేసిన కృషి, క్రమశిక్షణ, నిబద్ధత యావత్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ఈ సన్మాన సభకు పటాన్‌చెరు నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, మీడియా ప్రతినిధులు హాజరై, సభను మరింత విశిష్టంగా మార్చారు.






## యువత భవితకు ప్రభుత్వ పథకాలతో ధీమా...

**● సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..**





**తిమ్మాపూర్,మే26(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని శాతవాహన అర్బన్ అభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్రీడా మైదానంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, బెట్టింగులు, డ్రగ్స్ కు అలవాటుపడి యువకులు భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని కోరారు. యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా యువకులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు యువత భవితకు ధీమా కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసం కలుగుతుందని,అందుకే యువజన కాంగ్రెస్ తరపున క్రీడలను ప్రోత్సహిస్తున్నామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. యువకుల్లో మార్పు కోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు యువకులు దూరంగా ఉండాలనే మంచి ఉద్దేశంతో యువకుల్లో మార్పును ఆశిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్మమెంట్ నిర్వహించడం ముదావహమన్నారు. మాదర ద్రవ్యాలకు దూరంగా ఉంటూ యువత దేహదారుఢ్యంతో ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐపీఎల్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రికెటర్లు వెలికిలోకి వచ్చి ప్రతిభను చాటుకుంటున్నారని, వైభవ్ సూర్యవంశీ,యశస్వి జైస్వాల్ ఇందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రం వాసు, తాళ్లపల్లి శ్రీకాంత్, తుర్తి అరవింద్, ఎల్కపల్లి సిద్దార్థ్, ముక్కెర సతీష్ కుమార్, మహేశ్ చంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ 32 జట్లు పాల్గొంటుండగా, ప్రారంభ పోటీ తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి, మానకొండూర్ మండలం వన్నారం గ్రామ జట్ల మధ్య జరిగింది.

## పోచమ్మ దేవాలయం నిర్మాణానికి 10 లక్షల రూపాయలు విరాళం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**● నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం**

**● ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ ఆర్థిక సహకారం అందిస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా ఎమ్మెల్యే జిఎంఆర్ 10 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు పది లక్షల రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత రెండు దశాబ్దాల కాలంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు పట్టణాలు డివిజన్ల పరిధిలో సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు నిర్మించినట్లు తెలిపారు. పురాతన ఆలయాలను సైతం జీర్ణో ధారణ చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరిలో దైవం భక్తి పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ హనుమంత్ రెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతును ఆదుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వం తరపున 64 వేల రూపాయల చెక్కును రైతు ఇంటికి వెళ్ళి అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేశెట్టి లక్ష్మీ వీరమల్లయ్య కు చెందిన జోడెద్దులు శనివారం పిడుగు పడి చనిపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకుని కలెక్టర్ తో మాట్లాడి చెక్కును రైతుకు ఇంటికి వెళ్ళి అందజేసారు.



# 64 డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు








**హనుమకొండ, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోని మడికొండ వేస్ట్ సిటీ నందు సోమవారం 20 లక్షల రూపాయల సాధారణ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి కాలనీవాసులు, నేతలు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ..దశలవారీగా ఒక బస్తీ/ కాలనీలను అభివృద్ధి చేస్తూ ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ మున్సిపాలిటీ సహకారంతో అంతర్గత సిసి రోడ్లు మరియు సైడ్ కాలువల నిర్మాణ పనులను నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎవరు అధైర్య పడొద్దు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విలీన గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 16 నెలలోనే ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతున్న ప్రభుత్వాన్ని నాయకులను ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కోరారు. 64వ డివిజన్ డివిజన్ పరిధిలో సుమారు ఇప్పటికే 3.5 కోట్ల రూపాయల నిధులతో పనులు జరిగాయని ఇంకా రూ. 1.4 కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని ధైర్య పడొద్దు ఒకటి వెనుక ఒకటి పరిష్కరిస్తాను అని ఎమ్మెల్యే నాగరాజు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలోనే అధిక నిధులను మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలలో అండగా నిలిచిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్నా నా దగ్గరికి రాకుండా నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవాలి ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధిక, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, 64వ డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు తో పాటు డివిజన్ నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు శుద్ధికరణ, నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలి

- నాయిని అడుగులు...అబివృద్ధికి పరుగులు
- పదేండ్ల సమస్యకు..పది నిమిషాల్లో పరిష్కారం
- యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకూడదు: ఎమ్మెల్యే నాయిని





**హనుమకొండ, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):**కల్వర్టు శుద్ధికరణ, నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేటలోని 47వ డివిజన్ కడిపికొండ ఫ్లయ్ఓవర్ బ్రిడ్జ్ సమీపంలోని ఈ ఎల్ ఎస్ (ఎలక్ట్రికల్ లోకో షెడ్) వద్ద గల రైల్వే ట్రాక్ కిందినుండి ఉన్న కల్వర్టును శుభ్రపరిచే కార్యక్రమాన్ని సోమవారం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంబించారు. కల్వర్టులో కూరుకుపోయిన చెత్త వల్ల వర్షాకాలంలో నీరు నిలిచి బుడిదిగడ్డ, బాబుజినగర్,డిజిల్ కాలని,రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలు మునిగిపోయి అయా ప్రాంతాల్లో నివసించే వారి ఇండ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యేవారు.కొద్ది వానకే కాజీపేట రైల్వే స్టేషన్ మూనిగిపొయేది దానిద్వారా నీరు బయటికివచ్చి రోడ్లన్నీ జలమయమై చిరు వ్యాపరస్తులు వాహనదారులు ఇబ్బందుల పాలైయ్యేవారు. రానున్న వానకాలం దృష్ట్యా మల్లి ఇలాంటి సమస్య తలెత్తకూడదని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రైల్వే అదికారులతో కలిసి ఈ ఎల్ ఎస్ వద్ద గల కల్వర్టుని పరిశీలించి తక్షణమే తగు చర్యలు చేపట్టాలని సంబదిత జి డబ్ల్యూ ఎం సి, ఎమ్ హెచ్ ఓ, మునిసిపల్ ఇంజనీరింగ్ అదికారులకు అదేశాలు జారి చేశారు. తద్వార జి డబ్ల్యు ఎం సి నుండి వెంటనే రెండు జెసిబి లను తెప్పించి పనులను ప్రారంబించారు. కల్వర్టు శుద్ధికరణ, నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని రానున్న వర్షాలకు చుక్క నీరు నిల్వకుండ చెయ్యలని ఎలాంటి అవసరం ఉన్న తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అధికారులకు సూచించారు, కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా అయన తెలియజేశారు. పదేండ్ల సమస్యను తన దృష్టికి తీసుకురాగానె పది నిమిషాల్లో పరిష్కారం చూపినందుకు స్థానిక ప్రజలు అనందంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ రైల్వే, మునిసిపల్ ఇంజనీరింగ్ అదికారులు ఎమ్ హెచ్ ఓ, జి డబ్ల్యూ ఎం సి సిబ్బందితో పాటు స్థానిక కార్పోరేటర్లు,మాజి కార్పొరేటర్లు,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు,కాంగేస్ సీనియర్ నాయకులు,యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# శవాలను చూసి రాజ్యం భయపడడం సిగ్గుచేటు

- స్పష్టం చేసిన జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు.
- మావోయిస్టు మృతదేహాలను వెంటనే కుటుంబ సభ్యులకు లేదా బంధువులకు అప్పజెప్పాలని డిమాండ్.
- ఆదివాసి సంఘీభావ హక్కుల వేధిక పిలుపుమేరకు జరిగిన నిరసన కార్యక్రమం





**జవహర్ నగర్,మే 26 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మే–21 న జరిగిన నారాయణపూర్ ఎన్ కౌంటర్లో చనిపోయిన మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు తో పాటు మరికొందరి మృతదేహాల పట్ల కేంద్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల బీజేపీ ప్రభుత్వ పాలకులు అనుసరిస్తున్న అమానవీయ, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు సోమవారం రోజు ఆదివాసి సంఘీభావ హక్కుల వేధిక ఇచ్చిన పిలుపులో బాగంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత ఆధ్యక్షతన మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగర్ పరిధలో గల డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్, బాబుజగ్జీవన్ రావు విగ్రహాల ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రజా కవి, రచయిత, కళాకారుడు ఎస్.కె.మీరా, సిపిఐ దర్శనం య్యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, బీఎస్పీ బిర్రు యాకస్వామి, గుగ్గిల్ల సుప్రియరెడ్డి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎం.డి.పాషామియా, బహుజన సత్త పార్టీ బండకింది సింగరయ్య గౌడ్, సిపిఐ మహిళా, ఏ.ఐ.టి.యు.సి. కె.బేబక్క, డి.మల్లిక, డి.నగేష్, ఎం.రాములు మరియు ఇప్టూ షేక్ షావలి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. ఈసందర్భంగా ఈ నెల 21 తారీఖున జరిగిన ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ ఎన్ కౌంటర్ లోని మృతదేహాలను సంభందిత బందుమిత్రులకు అప్పగించడంలో కేంద్రం లోని బీజేపి, చత్తీస్ ఘడ్, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. ఈ రోజుకి కూడా ఛత్తీస్ గడ్ పోలీస్ మావోయిస్టు పార్థివ దేహాలను అప్పజెప్పడంలో జరుగుతున్న జాప్యం వెనుక శవాలను చూసి రాజ్యం భయపడడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ విషయంలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని మండపడ్డారు. శవాల పట్ల అనుసరిస్తున్న కనీస మర్యాదను, బాధ్యతను కూడా పాటించక పోవటాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. గత ఐదు రోజులుగా శవాల కోసం బంధుమిత్రులు హాస్పిటల్ వద్ద పడిగాపులు పడుతున్నారని గుర్తుచేశారు. మృత దేహాలను తీసుకెళ్ళడానికి వచ్చిన అంబులెన్స్ డ్రైవర్లను బెదిరింపులకు పాల్పడడమే గాక, వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించడం భారత రాజ్యాంగ స్ఫూర్తికే మాయనిమచ్చ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడ అక్కడి చత్తీస్ ఘడ్ పోలీసులు పట్టించుకోకుండా పోవడాన్ని ఆవేదన చెందారు. వారి పార్థివ దేహాలను అప్పుడు, ఇప్పుడు, మరి కాసేపట్లో ఇస్తాం అని కాలయాపన చేయడం మానవత్వాన్నే మంట కలపడం అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. శవాలను అప్పగిస్తే, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో శాంతి భద్రత సమస్యగా మారుతుందని, కాబట్టి సంబందిత బందుమిత్రులు అంత్యక్రియలు అక్కడే చేసుకోవాలని బెదించడాన్ని రాజ్య పోలీసు, భద్రతా దళాల డొల్లతనం ఏమిటో స్పష్టంగా అర్థం అయ్యిందని ఎద్దేవ చేశారు. మార్చురీలో శవాలు కుళ్ళిపోతున్నాయని, వాటికి సరైన భద్రతను, జాగ్రత్తలు తీసుకోక పోవడం మూలన అవి పూర్తిగా కుళ్ళిపోయే పరిస్థితికి నెట్టివేశారని అన్నారు. తమకు శవాలను అప్పగించండి, హైకోర్టు ఆర్డర్ కూడా ఉందని శ్రీకాకుళం ఎస్పీని అడిగితే, ఆయన హైకోర్టు ఉత్తర్వులను చెత్త కాగితం లాగా పక్కన పడవేశారని బాదిత బందుమిత్రులు ఆరోపిస్తున్న క్రమంలో ఎస్పీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రదాని నరేంద్రమోదీ, అమిత్ షా ప్రభుత్వం తమ మనువాద సిద్ధాంతిన్ని అమలు చేసే క్రమంలో భిన్న అభిప్రాయాలు, రాజకీయ విశ్వాసాలతో ఉన్న వారి పట్ల ఇంత అమానవీయంగా వ్యవహరించడం పౌర ప్రజాస్వామిక హక్కులకే భంగకరమని మండిపడ్డారు. ఇప్పటికైన మించి పోయినది ఏంలేదు వెంటనే ఆపరేషన్ కగార్ ఎత్తివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, శవాలను వెంటనే సంబందిత బందువులకు అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ నినదించారు. **పరామర్శ:** నిరసన కార్యక్రమం అనంతరం వారం రోజుల కిందట తీవ్ర మోకాలి నొప్పితో బాదపడుతూ, ఆపరేషన్ చేయించుకున్న జవహర్ నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ కమిటీ వైస్ చైర్మన్, కార్మిక మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు షేక్ మస్తాన్ బీని బీఎస్పీ బిర్రు యాకస్వామి, గుగ్గిల్ల సుప్రియరెడ్డి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, ఇఫ్టూ షేక్ షావలి, జర్నలిస్ట్ కొన్నె వేణు తదితరులు పరామర్శిస్తూ మస్తాన్ బీ ఆరోగ్యంగా వెంటనే కోలుకోని, తిరిగి ప్రజా ఉద్యమలలో చురుగ్గా పాల్గొనాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు.

## బీఏఎస్ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు తల్లితండ్రుల వినతి



**గంగాధర, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గము గంగాధర లో బెస్ట్ అవైలబుల్ స్కూల్(బీఏఎస్) విద్యార్థుల పెండింగ్ నిధులు విడుదల చేయాలని గంగాధరలోని ఎమ్మెల్యే కార్యాలయంలో విద్యార్థుల తల్లితండ్రులు సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యం స్పందించి విద్యార్థుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల అయ్యే విధంగా చొరవ తీసుకుంటాని హామీ ఇచ్చారు.

## గంగాధర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్



**గంగాధర, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు జరిగిన గంగాధర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ లో భాగంగా జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్ కి లో జరిగిన హోరహోరి మ్యాచ్ లో వేణు లేవన్ వెర్సెస్ శ్రీమని తేజ ఆధ్వర్యంలో జరిగిన మ్యాచ్ లో హెూరా హెూరిగా జరిగాయి ఈ మ్యాచ్ లో శ్రీమను తేజ టీం గెలుపొందరూ ఈ మ్యాచ్ కి బహుమతి లు స్పాన్సర్స్ చేసిన వొద్నాల వంశీ, అవుదుర్తి మహేష్ ,గారు గెలిచినా టీం కు బహుమతి ప్రదానం చేసిన ఠాగూర్, ఒడ్నాల వంశీ, కోచ్ గంట విజయ్ ,అడ్వాకేట్ మహేందర్,అంజనకుమార్, ప్రణయ్ ,శ్రీకంత్ ,మధుకర్ రెడ్డి,మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా, మే26 (పిసిడబ్ల్యూ న్యూస్):**సోమవారం రోజున జిల్లాలో ప్రారంభం అయిన లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం, అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం–2025, ను పక్కగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని ( 390 ) మీసేవ ద్వారా ట్రైనింగ్ చేసి లైసెన్స్ లు పొందుటకు ఈరోజు మొదటి విడతగా (203) మందికి ఈ రోజు నుండి జూలై 26, వరకు (50) రోజులు పాటు ఉదయం :9గంటల నుండి సాయంత్రం:5 గంటల వరకు రెండు సెక్షన్స్ గా చేసి థీరి, ప్లాటింగ్ కు ఒకసెక్షన్, క్షేత్ర స్థాయి సర్వే, ప్లాటింగ్కు ఒక సెక్షన్ కింద తరగతులు, నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, శిక్షణా కార్యక్రమంకు హాజరైన సర్వేయార్లుకు సర్వే మెటీరియల్ అందచేశారు.



# శవాలతో కూడా యుద్ధం చేస్తారా..?




- శవాలు అప్పగించకుండా ఆనవాళ్లు, సాక్ష్యాలు తారుమారు చేసే కుట్ర..?
- మృతదేహాలను అప్పగించి అంత్యక్రియలు జరిగేలా చూడాలి
- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

**ఖమ్మం, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, ఇతర తెలుగు రాష్ట్రాల నేతలు మే 21 నాడు జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెంది 6 రోజులైనా బంధువులకు వారి మృతదేహాలను అప్పగించక పోవడం కేంద్ర, రాష్ట్ర బీజేపీ, ఏపీ కూటమి ప్రభుత్వ ఫాసిస్టు దుర్మార్గానికి నిదర్శనమని, బీజేపీ, టీడీపీ సర్కార్లు చచ్చిన శవాలకు కూడా భయపడి, శవాలతో యుద్ధం చేస్తున్నాయని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు దుయ్యాబట్టారు. సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా మృత దేహాలను బంధువులకు అప్పగించాలని, అంత్యక్రియలు గౌరవప్రదంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్బంధం, బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారి మృతదేహాలను అప్పగించడానికి 6 రోజులుగా అలస్యం చేయడములో ఆనవాళ్లు, సాక్ష్యాలను కనిపించకుండా చేసే కుట్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వాల, పోలీసుల ఈ దుర్మార్గ వైఖరి చూస్తే పట్టుకువచ్చి కాల్చి చంపినట్లు వచ్చే వార్తలను విశ్వసించేలా ఉందని ఆరోపించారు. మధ్య భారతంలో నరమేధం సృష్టిస్తున్నారని, సరిహద్దులలో చేసే యుద్ధం దండకారణ్యంలో చేస్తున్నారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానంలో భాగంగానే ఇది జరుగుతున్నదని అన్నారు. అక్కడ దొరికే 29 రకాల విలువైన ఖనిజాలా కోసం కార్పొరేట్ కంపెనీల లాభాల దాహం కోసం ఈ నరమేధం చేస్తూ, రక్త పిపాసులుగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా నరమేధం ఆపి, శాంతి చర్చలు జరపాలని, శవాలను బంధువులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని, నరమేధం ఆపాలని, ఎన్కౌంటర్ లపై, ఆదివాసుల మరణాలపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుడు గోకినేపల్లి వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ.. మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్యని, ఇతర రాజకీయ, ప్రజాసంఘాల నేతలను జియానపేట పోనియకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. అలానే జిల్లాలో, రాష్ట్రంలో పోడు భూములకు ఇంకా అన్నింటికీ పట్టాలు ఇవ్వలేదని, అలానే వారికి అన్ని రకాల రుణాలు, సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, గండమళ్ళ రామయ్య, ఝూన్సీ, మలీదు నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు.

# 60 లక్షల రూపాయలతో బొల్లారం జిల్లా పరిషత్ పాఠశాల ఆధునీకరణ..





- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** బొల్లారం మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను 60 లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో ఆధునికరిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పాఠశాలలను పరిశీలించారు. సమస్యలను స్వయంగా పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలో సౌకర్యాలు లేకపోవడం మూలంగా విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. 60 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో పాఠశాలను ఆధునికరించినందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధానంగా పాఠశాలకు పూర్తిస్థాయిలో రంగులు వేయడంతో పాటు.. గ్రౌండ్ లెవెలింగ్, క్రీడా ప్రాంగణంలో వాలీబాల్, బ్యాడ్మింటన్, ఫుట్ బాల్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, చంద్రారెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# చేనేత రంగం పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు డిమాండ్



**హనుమకొండ, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యతగల చేనేత రంగం పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సమాజంతోనే పుట్టిన చేనేత వృత్తి పాలకుల నిర్లక్షం కారణంగా రాను రాను నిర్వీర్యం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగానికీ ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు ఈ వృత్తి ఆధునీకరించి చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు చేనేత రంగాన్ని పరిరక్షించాలి తదితర డిమాండ్లలపై తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూమ్ భవన్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. సిపిఐ ఎంఎల్ నెల్లికంటి సత్యం, చేనేత రంగ నిపుణులు దొంతి నర్సింహ్మారెడ్డి, సిపిఐ(ఎం)సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ చేరుపల్లి సీతారాములు, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నరసయ్య, చేనేత సంఘాల నాయకులు కర్నాటి ధనంజయ, చిక్క దేవాదాసు , రాపోలు జగన్, దాసు సురేష్, రాపోలు వీర మోహన్,ఏశాల అశోక్, కోట రాజయ్య, జల్టి రాములు, పెండెం సర్వేశం, చేపూరి ధనంజయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎస్ సబ్ తరహాలో బిసిలకు సైతం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. తద్వారా కుల వృత్తుల పరిరక్షణకు వృత్తుల వారికి నిధులను కేటాయించి వాటిని ఆధూనీకరించి వాటిపై ఆధారపడిన కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు దీర్ఘ కాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో చేనేత సహకారా సంఘాలకు ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని దీంతో చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అయితే ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తమ వర్గ స్వభావం ఒక్కటే అన్నట్లుగా వ్యవహారిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన ప్రభుత్వం వాటిని దాటే వేసే ప్రయత్నం చేస్తోందని, ఇది మంచింది కాదని ఇలాంటివే భవిష్యత్ అధికారానికి దూరం చేస్తాయని హెచ్చరించారు.చేనేత రంగం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని కూనంనేని సాంబశివరావు చేనేత సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు.ఎంఎల్ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పాలకులందరూ ఒక్క తాను ముక్కలేనని, ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప వారికి వృతిదారుల సమస్యలను పరిష్కారించాలనే చిత్తశుద్ధి లేదన్నారు. రైతన్నలు తమ అసాధారణ ఉద్యమంతో కరుడుకట్టిన ప్రధాని నరేంద్ర మోదీ మెడలు వచ్చారని, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడ ఆ తరహా ఉద్యమం అవసరమన్నారు. ఇందుకు రాజకీయాలకు అతీతంగా విశాల వేదిక ఏర్పాటు చేసుకుని ఉద్యమించినప్పుడే పాలకులు మన సమస్యలను పరిష్కరిస్తారని సూచించారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి శాసనమండలి వేదికగా తన గళాన్ని వినిపిస్తానని, మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువ వెళ్లడంతో పాటు ఈ ఉద్యమానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకు సంఘటితం కావాలన్నారు. మురళి మాట్లాడుతూ అధికారమే వజ్రాయుధమని దానిని అందిపుచ్చుకోవాలంటే పద్మశాలిలు చట్టసభల్లో అడుగు పెట్టాలన్నారు. అప్పుడే మన గళం వినిపించడం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని,ఇందుకు ఇప్పటి నుంచే సంసిద్ధం కావాలని ఆయన కోరారు. నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. జిడిపిలో చేనేత రంగం వాటా 5 శాతమని, ఇంత ఆదాయాన్ని సమకూర్చుతున్న ఈ రంగాన్ని పాలకులు పనికట్టుకుని మరి నిర్లక్షం చేస్తున్నారన్నారు. గతంలో చేనేత రంగానికి నాబార్డు ద్వారా రూ.1000 కోట్లు రుణాలుగా ఇచ్చేందని, వీటిని పూర్తిగా నిలిపివేయడంతో చేనేత కార్మికులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు రుణాలు తీసుకునే వాటిని తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. అనంతరం పలు తీర్మానాలను ఆమోదించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశం వీటిని ప్రభుత్వానికి అందజేయాలని నిర్ణయించారు.



# రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమం

- మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి

**కురవి, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** వరి సాగు చేసే నేలలలో జీలుగు విత్తనాలు చల్లడం వల్ల భూమిలో సారం పెరిగి అధిక దిగుబడి రాబట్ట వచ్చునని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.కురవి మండల కేంద్రంలో ఆంధ్ర బ్యాంకు సొసైటీ, ఆగ్రోస్ సెంటర్ లలో రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నల్లు సుధాకర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ పచ్చి రొట్టె ను ప్రతి ఒక్క రైతు తన పొలంలో వరి సాగు కన్నా ముందు తప్పనిసరిగా వేసుకోవాలని సహజసిద్ధమైన నత్రజని స్థాపన జరిగి రైతుకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, సొసైటీ డైరెక్టర్ సంజీవ, మండల వ్యవసాయ అధికారినరసింహారావు ,జితేందర్ ,ఏ ఏ ఓ రాజేశ్వ రి, చందూలాల్ ,కరణం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఇంటర్మీడియట్ కోర్సులను మూసివేయడం అన్యాయం..

**కరీంనగర్ జిల్లా, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ కోర్సులను మూసివేయడం అన్యాయమని పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ అన్నారు. సోమవారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల్లో ఇంటర్మీడియట్ కోర్సులను మూసివేయడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారనీ. సాంఘిక సంక్షేమ గురుకులాల పరిధిలో ఉన్న కొన్ని కళాశాలల్లో ఇంటర్ కోర్సులను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువుల అవకాశాలు కోల్పోతారని వారు ఆందోళన చెందుతున్నారు. ఇది దళిత విద్యార్థులను విద్య నుంచి దూరం చేయడమేనని అడ్మిషన్ల గడువును పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.




# మేము సైతం నీలం కోసం...

- సామాజిక న్యాయం,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న నేతకు మద్దతుగా కదులుతున్న యువత..
- రాష్ట్ర వ్యాప్తంగా నీలం మధు కు మద్దతుగా సోషల్ మీడియా టీంలు.
- ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామాల వారిగా కమిటీలు.
- చిట్కుల్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కామారెడ్డి, సూర్యాపేట, సిద్దిపేట జిల్లాల టీంలు
- అభినందించిన నీలం మధు..

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాటలో పయనిస్తున్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా యువత మేము సైతం నీలం కు తోడుగా అంటూ ముందుకు వచ్చింది.సామాజిక న్యాయం, బహుజనుల ఐక్యత కోసం పోరాటం చేస్తున్న నీలం మధుకు తాము తోడుంటామని 33 జిల్లాల యువకులు కదిలారు. కాంగ్రెస్ పార్టీ మరియు నీలం మధు సేవలను విస్తృతంగా ప్రజా క్షేత్రంలో కి తీసుకుని వెళ్లేందుకు యువకులు స్వచ్ఛందంగా సన్నద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలతో పాటు 119 నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారిగా సోషల్ మీడియా టీం లు ఏర్పాటు చేస్తున్నారు.ఇప్పటికే 21 జిల్లాలలో నీలం మధు అభిమానులు జిల్లా సోషల్ మీడియా కమిటీలు ఏర్పాటు చేయగా సోమవారం మూడు జిల్లాలు సిద్దిపేట, సూర్యాపేట, కామారెడ్డిలకు చెందిన యువత నీలం మధును మర్యాదపూర్వకంగా కలిశారు.బీసీల రిజర్వేషన్లతో పాటు ఎస్ సీ వర్గీకరణ కలను సాకారం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాటలో నీలం మధు నడుస్తూ సామాజిక న్యాయం సాధించే దిశగా చేస్తున్న పోరాటాన్ని యువత స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వానికి,నీలం మధు కి మద్దతు గా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రచారాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. తన మీద ప్రేమ అభిమానలతో రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా టీం లు ఏర్పాటు చేస్తున్నందుకు నీలం మధు వారిని అభినందించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణలో పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ సేవ కార్యక్రమాల లో సైతం మీరంతా పాలుపంచుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ తన సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేష్, రంజిత్, అశోక్ ముదిరాజ్, సిద్దిపేట శేఖర్, సూర్యాపేట కరుణాకర్, కామారెడ్డి నాగరాజు పాల్గొన్నారు..





# అక్రమ అనుమతులే ఘర్షణకు దారితీశాయా?

- రాజాపల్లెలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ..
- ఒకరికి తీవ్ర గాయాలు

**హుజురాబాద్, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజపల్లిలో అన్నదమ్ముల మధ్య భూవివాదం చిలికి చిలికి గాలివానగా మారి ఒకరి తల పగలగొట్టే దాకా వెళ్లింది. ఇంటి స్థలం పంపకాల విషయంలో మొదలైన ఈ వివాదం, అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడంతో మరింత ముదిరి, చివరకు దాడికి దారితీసింది. **రాజపల్లిలో నెత్తురు పారిన భూవివాదం..** హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామంలో మెరుగు సమ్మయ్య, కొమురయ్య, రమేష్ అనే ముగ్గురు అన్నదమ్ములు. వీరికి గ్రామ శివారులో ఉన్న 20 గుంటల భూమిని గతంలోనే పంచుకున్నారు. అయితే, సమ్మయ్య తన కుమారుడు మధుతో కలిసి, పంపకాలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం చేపట్టడం ఈ వివాదానికి మూలం. నాలా కన్వర్షన్ తీసుకొని, పంచాయతీ కార్యదర్శి ద్వారా పర్మిషన్ తీసుకున్నానని సమ్మయ్య చెబుతున్నాడు.సమ్మయ్య ఇంటి నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కొమురయ్య, రమేష్‌లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన అధికారులు పంచాయతీ కార్యదర్శి కృపారాణి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చిందని నిర్ధారించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి నిర్మాణ పనులను నిలిపివేయాలని నోటీసు జారీ చేసింది. అయితే, సమ్మయ్య కోర్టుకు వెళ్ళి పనులు ఆపకుండా నిర్మాణం కొనసాగించాడు. దీనిని అడ్డుకు నేందుకు కొమురయ్య, రమేష్ లు ప్రయత్నించగా, ఇరువ ర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ దాడిలో సమ్మయ్య, అతని కుమారుడు మధులు కొమురయ్యపై రాడ్‌తో దాడి చేయడంతో అతడి తలకు తీవ్ర గాయాల య్యాయి. "గతంలోనే స్థానిక సీఐ కరుణాకర్‌కు ఫిర్యాదు చేసినా మా గోడు పట్టించుకోలేదు. నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న తన అన్నకే పోలీసులు వత్తాసు పలకడం వల్లే ఈ ఘర్షణ జరిగింది" అని గాయపడ్డ కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మయ్య, మధుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాను పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు కొమురయ్య తెలిపారు. అంతేకాకుండా, నిబంధనలను విరుద్ధంగా ఇంటి పర్మిషన్ ఇచ్చిన పంచాయతీ కార్యదర్శి కృపారాణి, మామూళ్లు తీసుకొని నాలా కన్వర్షన్ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. భూ వివాదంలో పోలీసులు తలదూర్చడం, అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడం రాజపల్లి లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో న్యాయం ఎవరి పక్షాన నిలుస్తుందో వేచి చూడాలి.



# తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**వరంగల్, మే 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీయూడబ్ల్యూజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా పుట్టినరోజు వేడుకలు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండి బజార్‌లోని ఆయన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మైనార్టీ జర్నలిస్టులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు సాజిద్ పాషాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజును సంబరంగా జరిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన జర్నలిస్టులు, మహమ్మద్ సాజిద్ పాషా పత్రికా రంగానికి విశేష సేవలందించారని, ఫెడరేషన్ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఆయన ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని, ఇలానే మరెన్నో పుట్టినరోజులను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీయూడబ్ల్యూజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల కమిటీ కోశాధికారి మహమ్మద్ అమీర్ ఖాన్, సలహాదారులు ఇస్మాయిల్ జాబి, ఉపాధ్యక్షులు మహమ్మద్ మునవర్, మహమ్మద్ అక్రం,ఉప కార్యదర్శి మహమ్మద్ మాషక్, మహమ్మద్ రియాజ్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నయీమ్ పాషా, మహావార్ స్టాఫ్ రిపోర్టర్ మిర్జా ఫతే ఉల్లా బెగ్, మహమ్మద్ రఫీక్, ఖాదర్ బాషా, ముస్తాక్ హుస్సేన్. అరుణ్ అడ్వకేట్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# జూన్ 2 వరకు కనీస వేతన చట్ట సవరణ చేయాలి...

- లేని పక్షంలో కార్మికుల చలో కలెక్టరేట్ ..
- బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్.



**కరీంనగర్,మే26(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ రెండు లోపు కనీస వేతన చట్ట సవరణ చేపట్టాలని, లేనిపక్షంలో కార్మికుల తో కలిసి చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు . కరీంనగర్లోని బిఎంఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న హైదరాబాద్ లో జరిగిన బిఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కార్మికుల సంక్షేమం కోసం కొన్ని తీర్మానాలను ఆమోదించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగాగత 18 సం,,లు గా పెండింగ్ లో ఉన్న కనీస వేతన చట్ట సవరణ చేసి తక్షణమే గెటిట్ పాస్ చేయాలని, ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ మరియూ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, ఈ ఎస్ ఐఎస్ సెంటర్ లో మందుల కొరతలేకుండాచూడాలనీ,అంగన్వాడీ, ఆశా, మిడ్- డే- మీల్స్ వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలనీ, కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనే అంశాలపై తీర్మానం చేసినట్టు వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, నాయకులు కర్ణకంటి సత్యం, మొగిలిపాళెం తిరుపతి, రేణికుంట శంకర్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలి..

**- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన సిఎంఓఏఐ**

**గోదావరిఖని:మే26(పీసీడబ్ల్యూ న్యూస్):** సింగరేణి అధికారుల సమస్యలలో ప్రధానమైన వేతన బకాయిల్లో పిఆర్పి 2022 – 23 సంవత్సరపు బకాయిలు చెల్లించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు సిఎంఓఏఐ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. సింగరేణి ఇతర ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్, ఐఐటి, ఐఐఎం ఫీజు రీఎంబర్స్మెంట్ అధికారులకు కూడా వర్తింపజేయాలని, ఈ సమస్యల పరిష్కారానికి, ఇటీవల అధికారుల సంఘం ఏరియా కమిటీ సమావేశం లోచేసిన తీర్మానం మేరకు సిఎంఓఏఐ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, సింగరేణి సి అండ్ ఎండి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి బ్రాంచ్ జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, పొనుగోటి శ్రీనివాస్ సెంట్రల్ వైస్ ప్రసిడెంట్, వీరారెడ్డి సీనియర్ సెక్యూరిటీ అధికారి పాల్గొన్నారు.

# హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ సరస్వతి పుష్కరాల ముగింపు వేడుకల్లో హాజరు



**హుజురాబాద్, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమం వద్ద జరిగిన సరస్వతి పుష్కరాల ముగింపు కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. పుష్కరాల చివరి రోజున ఆయన పవిత్ర పుణ్యస్నానమాచరించి, సాయంత్రం నిర్వహించిన మహా హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, మదన్ మోహన్ రావులతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజ రామ్ అయ్యర్ తదితర ప్రముఖులు కూడా హాజరయ్యారు.12 ఏళ్లకోసారి వచ్చే సరస్వతి పుష్కరాల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. ఈసారి ప్రభుత్వం తరపున పుష్కరాలకు సమృద్ధిగా నిధులు కేటాయించామని, తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకొని పుష్కరాలను విజయవంతం చేశామని ఆయన తెలియజేశారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**గంగాధర మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని ఈ రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు ప్రచారం చేస్తుందని అబద్ధపు ప్రచారం వలన మనోవేదనకు గురి చేసి సర్పంచులను ఆత్మహత్యలు చేసుకునే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రేరేపిస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సర్పంచుల జె.ఏ.సి.జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం(సాగర్).అన్నారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులను ఎంబి రికార్డ్ చేసి గ్రామపంచాయతీ పండ్ ఎస్.ఎఫ్.సి.మరియు జెంద్రల్ పండు ద్వారా మాత్రమే బిల్లులు తీసుకోవాల్సి ఉంటుంది కానీ ఎస్.డి.ఎఫ్.ద్వారా సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని అబద్ధపు ప్రచారాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్.డి.ఎఫ్.ద్వారా అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్లు మాత్రమే వారు చేసిన పనులకు బిల్లులు తీసుకోవాల్సి ఉంటుందని జిల్లాలో రెండు వేల ఎస్.డి.ఎఫ్ చెక్కులు పెండింగ్ లో ఉంటే కేవలం తొమ్మిది చెక్కులు మాత్రమే విడుదల చేసిందనీ మిగిలిన చెక్కులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.అబద్ధపు ప్రచారాన్ని ఖండిస్తూ త్వరలోనే చీఫ్ సేకరేటర్.మరియు పంచాయితీ రాజ్ కమిషనర్ గారిని సమాచార హక్కు చట్టం ద్వారా సర్పంచులకు రావల్సిన పెండింగ్ బిల్లులు మరియు చెల్లించిన బిల్లుల సమాచారాన్ని కోరుతామని అన్నారు.బిల్లుల విడుదల అబద్ధపు ప్రచారం వలన అప్పులవారు ఇంటికి వచ్చి బిల్లులు వచ్చాయి అప్పులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు దీంతో తీవ్ర మనోవేదనకు గురైన సర్పంచులు ఆత్మ హత్యలు చేసుకునే విధంగా ఈ ప్రభుత్వం ప్రేరేపిస్తుంది ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన సర్పంచులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల జె.ఏ.సి.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేచినేని నవీన్ రావు.వేముల దామోదర్.ఎండి నజీర్ హుస్సేన్.శ్రీమల్ల మెగరాజ్.జిల్లా నాయకులు మడ్లపెల్లి గంగాధర్.రామిడి సురేందర్.ముక్కెర మల్లేశం. వద్ల్లూరి ఆదిమల్లు.పంజాల అంజన్న.పొట్టాల కనకయ్య.తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి:మే26(పీసీడబ్ల్యూ న్యూస్):** వనపర్తి పట్టణం 22వ వార్డు భగత్ సింగ్ నగర్ చెందిన మహేశ్వరమ్మ వారి కుమారుడు భరత్ కుమార్ ఇటీవల మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూ.లు ఆర్థిక సాయం అందజేసి వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపు నుండి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాజీ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాకింగ్ క్లబ్ సభ్యులకు ఆర్థిక సహాయం

**వనపర్తి:మే26(పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామం వాకింగ్ క్లబ్‌కు చెందిన సభ్యులు అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, సహాయంగా మానసిక బలాన్ని అందిస్తూ, ఫెలో వాకింగ్ క్లబ్ సభ్యులు వారి తరపున 5000 /-ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధిత సభ్యులు. మద్దిగట్ల వాకింగ్ సభ్యులు వాకింగ్ శ్రీను వాకిటి సహృదయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిగట్ల వాకింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ అన్‌ఫిట్

- రాష్ట్రంలో 12 ఎస్సీ ఇంటర్ గురుకుల కళాశాలలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు దారుణం
- జిల్లా ఆడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్

**ఖమ్మం, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** పేద విద్యార్థులకు ఉచిత వసతి, విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గురుకుల విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తూ ఎస్సీ ఇంటర్? గురుకుల కళాశాలలను తొలగించడం, అదేవిధంగా గత 12 ఏండ్లుగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్? ఉద్యోగులను నిర్ధాక్షణ్యంగా తొలగించడం దుర్మార్గమని గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ అన్ ఫిట్ అని తక్షణమే గురుకుల సెక్రటరీగా తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత(పిడిఎస్?యు) తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్? డిమాండ్? చేశారు. పిడిఎస్?యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్య, కాంట్రాక్ట్? ఉద్యోగులను తిరిగి కొనసాగించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్, లక్ష్మణ్ లు మాట్లాడుతూ..ఈ గురుకులాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారని ఆలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం సమంజసం కాదన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులకు, కాంట్రాక్ట్? ఉద్యోగులకు అన్యాయం చేయలేదరన్నారు. ముగ్గురు మంత్రులున్నటువంటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం కేంద్రంగా ఉన్నటువంటి ఇంటర్ గురుకులాలను, రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడం దారుణమని మంత్రులు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన 12 ఎస్సీ గురుకులాల్లో విద్యను కొనసాగించాలని, తొలగించిన కాంట్రాక్ట్? ఉద్యోగులను విదుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్?యు జిల్లా నాయకులు సందీప్ ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్, మనోజ్ పాల్గొన్నారు.



# గుట్టలుగా పడి ఉన్న శవాలను కుటుంబ సభ్యులకు ఇప్పించాలని వినతి పత్రాలు సమర్పించినారు

**హైదరాబాద్, మే 26(పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఈరోజు ఆదివాసి హక్కుల పోరాట సంఘీభా వేదిక తరపున అన్ని ప్రజా సంఘాలు కలిసి చతిస్గడ్ నారాయణపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత ఆరు రోజులుగా గుట్టలు గుట్టలుగా పడి ఉన్న శవాలను కుటుంబ సభ్యులకు ఇప్పించే బాధ్యత తీసుకోవాలని వినతి పత్రాలు వివిధ రాజకీయ నాయకులకు ఇవ్వటం జరిగినది. మొదటగా హర్యానా గవర్నర్ అయిన బండారు దత్తాత్రేయ గారికి వారి ఆఫీసులో మెమొరాండం అందజేసి వారికి చేరే విధంగా ప్రయత్నం చేయడం జరిగింది. తర్వాత తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి కార్యాలయంలో ఒక వినతి పత్రాన్ని అందజేసి ఆయనకు అందేలా చూడాలని కోరాం. అదే వరుసలో బిజెపి కార్యాలయం లో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి కిషన్ రెడ్డి గారికి కూడా వినతిపత్రం అందజేసి అప్పుజెప్పడం లో జోక్యాం చేసుకొని వెంటనే కుటుంబీకులకు మృతదేహాలను ఇప్పించేలా కృషి చేయాలని మనవి చేశాం . ఆయా ఆఫీసుల్లో వాళ్లు ప్రత్యక్షంగా కలవక పోయినప్పటికిని కార్యాలయం ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు .మృతదేహాలు ఇవ్వకపోవడం అంతకుమించిన శోచనీయమైన అంశం మరొకటి లేదని స్పందించారు. ఆవేదన వ్యక్త పరిచారు. ఈ క్రమంలోనే చతిస్గడ్ రాష్ట్రం నుంచి సమాచారం చాలా ఉద్విగ్న భరితమైన సమాచారం అందినది. మృతుల కుటుంబాల సభ్యులు ప్రజా సంఘాలు ప్రజలు తీవ్ర ఆందోళనకు ఒకవైపు గురవుతుంటే మరొకవైపు పి దుగుపాటుగా అందిన వార్త ప్రకారం చత్తీస్గఢ్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో శవాలను కుటుంబ సభ్యులకు అందజేయటానికి సిద్ధంగా లేదు. శవాలు పూర్తిగా గుర్తుపట్ట నట్టుగా కుళ్ళిపోయి పురుగులు పట్టి ఉన్నాయి కావున వీటిని మీరు ఇక్కడే ఖననం చేయండి అని కుటుంబీకులను పోలీసు అధికారులు బెదిరిస్తున్నారు. ఇక్కడే ఖననం చేయటానికి అవసరమైన ఏర్పాట్లు ప్రభుత్వపరంగా చేస్తామని పురమాయిస్తున్నారు . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం శవాలను ఆయా రాష్ట్రాలకు తీసుకొని వెళ్ళటానికి సుముకత చూపటం లేదని కూడా తెలియజేస్తా ఉన్నారు .ప్రభుత్వం శవాల మీద కక్షగట్టి ప్రతి కార్య చర్యలకు పూనుకొనడం హెహ్యమైన చర్య .రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం శవాలను గౌరవంగా అంతిమ కార్యక్రమాలు పొందే హక్కు ఉంది .కుటుంబీకులు తమ వారి మృతదేహాలకు గౌరవ మర్యాదలతో అంతిమ కార్యక్రమాలు వారి విశ్వాసాల



ప్రకారంగా నిర్వర్తించే హక్కు ఉంటుంది .ప్రపంచంలో బహుశా ఏ దేశంలో కూడా ఇలాంటి మృతదేహాలను కుటుంబీకులకు నిరాకరించండం ఎక్కడ కూడా జరిగి ఉండదు. భారతదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకీ మరింత నిరంకుశంగా వ్యవహరిస్తా ఉన్నాయి.. మే 21న జరిగిన ఎన్కౌంటర్లో చనిపోయిన 27 మందిలో ఆంధ్రప్రదేశ్ కు ముగ్గురు తెలంగాణ కు చెందిన మరో ఇద్దరు ఉన్నారు .కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు, నవీన్, సంగీతలు ఆంధ్రప్రదేశ్కు చెందినవారు. అదేవిధంగా బూర రాకేష్ ఉన్నాడు. అలాగే విజయలక్ష్మి తెలంగాణకు చెందినవారు తెలంగాణ వారిని తెలంగాణకు ఆంధ్ర శవాలను ఆంధ్రకు వారి కుటుంబాలకు అప్పచెప్పే బాధ్యత నిజానికి ఆయా రాష్ట్రాల కు ఇవ్వడం చట్టబద్ధంగా సంక్రమించిన అంశం కనుక ఎన్కౌంటర్ మృతదేహాలను వెంటనే కుటుంబీకులకు అంద జేయాలని డిమాండ్ చేస్తున్నాం .మొత్తం వ్యవహారం పరిశీ లిస్తే శవాలు పూర్తిగా కుళ్ళిపోయి దుర్వాసన వస్తున్న సందర్భంలో ప్రభుత్వమే వాటిని ఖననం చేస్తే రెండు తెలుగు రాష్ట్ర ప్రజల నుండి ఆగ్రహం వెలువలా పెళ్లుబుతుందని గుర్తుంచుకో వాలి .దేశంలో శాంతి నెలకొల్పాలంటే మృతదేహాలను అప్పజెప్పాలి. అప్పజెప్పేంతవరకు శవాలను అన్ని సౌకర్యాలతో భద్రపరచాలి. శవాలను రాష్ట్ర ప్రభుత్వమే కనుక ఖననం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రజా సంఘాలు హెచ్చరిస్తా ఉన్నాయి శవాలు ఏ స్థితిలో ఉన్నప్పటికీ వాటిని కుటుంబీకులకే అప్పజెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. లక్ష్మణ్ గడ్డం అధ్యక్షులు నారాయణరావు కార్యదర్శి చంద్రమౌళి వెంకటయ్య శ్రావణ్ బల్ల రవి భవాని పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల కన్నా -ప్రభుత్వ పాఠశాలలే మిన్న..

## ఇంటింటా ప్రచారం చేసిన ఉపాధ్యాయుల బృందం

**తొర్రూరు ప్రతినిధి, మే 26(పిసీడబ్ల్యూ న్యూస్):** నాటి కాలంలో ప్రైవేటు పాఠశాలలు ఎక్కడ ఉంటాయో ఎవరికీ తెలియదు. మహా మేధావులు అందరూ ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవారే. నాటి కాలంలో బతక లేక బడిపంతులు అయ్యారని, నేటి కాలంలో బతకనేర్చిన బడిపంతులు అయ్యారని అందరి నోట సహజంగా తిరుగుతున్న మాట?. నాటి చదువుల మీద ఎంతో శ్రద్ధ కనబరిచి ఆనాటి విద్యార్థినీ విద్యార్థులు ఎంతో శ్రద్ధగా ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను చక్కగా విని ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి పదవులలో కొందరు, మంచి వ్యాపారస్తులుగా,మరికొందరు రాజకీయ నాయకులుగా, మంచి పేరు ఉన్న ఉద్యోగస్తులుగా చదువుపై చక్కని అవగాహన కలిగి ఎంతోమంది మంచి పేరు తెచ్చుకున్న వారెందరో ఉన్నారు. పాత కాలంలోని కొన్ని



జ్ఞాపకాలను నెమరు వేసుకుంటే పాఠశాలలో కోదండలు, గోడ కుర్చీలు, చెవిలో పలుగురాళ్లతో ఇబ్బందులు, పాఠశాలకు ఆలస్యమైతే గేటు ముందు గుంజీలు తీయడం ఇలాంటి పరిస్థితులు ఆ కాలంలో ఎన్నో ఉండేవి.పరిస్థితులు మారినాకొద్ది ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ప్రైవేట్ పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ప్రైవేటు పాఠశాలల వైపు విద్యార్థినీ విద్యార్థులను వారికి ఏదో ఒక ఆకర్షణ చూపించి ప్రైవేట్ పాఠశాలలో సంఖ్యలను పెంచుకున్నారు?. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్య తగ్గిపోయి, చాలీచాలని జీతాలతో కాలాన్ని వెల్లదీస్తూ విద్య నేర్పించడంలో కొంత అలసత్వం ఏర్పడిందని అందుకే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఇంగ్లీష్ మీడియం అంటూ వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించడం అలవాటు చేశారని అంటున్నారు స్థానికులు కొందరు ?. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్య బోధించడంలో శ్రద్ధ కనబరుస్తూ నాటి కాలం లాగా విద్యను బోధించాలని ఆలోచనతో ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలోని విద్య నేర్చుకోవడం ఎంతో మేలని అన్ని గ్రామాల పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చుకునేందుకు ఇంటింటా తిరిగి విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థుల సంఖ్య పెంచుకునేందుకు వీలుగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత ఎంత ఉందో తెలియపరుస్తూ పాఠశాలలో చేర్పిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని కూరగా యల మార్కెట్ ప్రాంతంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు శారదా దేవితో మరికొందరు ఉపాధ్యాయురాలు కలిసి సోమవారం రోజునతొర్రూరు పట్టణంలో ఇల్లు తిరుగుతూ మీ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్చాలని వారు కోరారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి







- ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి బాణసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి

**హనుమకొండ, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా సోమవారం 63 వ డివిజన్ ఈద్గా రోడ్డు, జూబ్లీ మార్కెట్ తో పాటు 49 వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ, గణేష్ నగర్ లో రూ.1.70 కోట్లతో అంతర్గత రోడ్డు నిర్మాణాలు,సైడ్ డ్రైన్, కల్వర్టు నిర్మాణ పనులను ఎంపీ కావ్య, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ – రజాలి తో కలిసి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. తొలుత స్థానిక కార్పొరేటర్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి బాణసంచా కాల్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీలలో పర్యటించి పరిస్థితులని పరిశీలించారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి డివిజన్ అభివృద్ధికి నాడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి మాట్లాడారు. 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, కాంగ్రెస్ నాయ కులు అంకుష్, ఎండి హదిల్, ఆయా డివిజన్ ల ప్రజా ప్రతిని ధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహణ

**కోరుట్ల మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి పురపాలక సంఘం లో ఎస్టీ,మైనారిటీ, క్రిస్టియన్,ఈ బీసీ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వ హించడం జరిగింది పలువురు బ్యాంకు మేనేజర్లు,మరియు కమిషనర్ టి.మో హన్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి వారు చేసే వ్యాపారం పై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో మే నేజర్ వెంకటలక్ష్మి,సానిటరీ ఇన్స్పెక్టర్ ర త్నాకర్,టిఎంసి సోమిడి శివ,ముజీబ్, బ్యాంక్ మేనేజర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



లోకి వెళ్లాలని ఆలోచన చేస్తున్న హరీష్ రావు అని అన్నారు.



# కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుల సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం నేడు ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశం..

**కరీంనగర్ టౌన్ మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుల సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం నేడు కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలకు కాంతం మాట్లాడుతూ.. ఆస్తుల పంపకాలలో సమన్యాయం చేయాలని అడిగినందుకే కవితను ఇంటి నుండి బయటకు పంపే కుట్ర చేస్తున్న కేటీఆర్.. కేటీఆర్ ముందు ఇంటిని చక్క దిద్దుకొని తరువాత కాంగ్రెస్ గురించి మాట్లాడాలి. కమీషన్ల స్కాంల కోసమే ప్రాజెక్టులు కట్టిన కేసీఆర్ బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టిన కాంగ్రెస్ కు మద్దతివ్వాలని కోరిన కవిత..కాంగ్రెస్ పార్టీ గురించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే హక్కు కేటీఆర్ కు లేదు. ఒకప్పుడు 60 ఎకరాలు ఉన్న కేసీఆర్ కు ఇప్పుడు 600 ఎకరాల ఫాం హౌస్ ఎక్కడినుండి వచ్చిందనీ, దుబాయ్, లండన్, అమెరికా, సింగపూర్ లలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయి. త్వరలో కేసీఆర్ కుటుంబం తీహార్ జైలుకి వెళ్లడం ఖాయం ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్కాం లు ఎక్కడ చేసింది, మూటలు ఎక్కడ మోస్తుంది.కేసీఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం నిండా అప్పుల పాలు అయ్యింది. రేవంత్ రెడ్డి పాలనలో ఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థ కుదుట పడుతుంది.. పార్టీ బాగుంటేనే బారాస లో ఉండాలి లేదంటే బీజేపీ